రెండో రోజూ ఆదిత్యుని తాకిన కిరణాలు

శ్రీకాకుళం అర్బన్: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రెండో రోజు బుధవారం ఆదిత్యుని మూలవిరాట్టును సూర్యకిరణాలు తాకిన అరుదైన దృశ్యం కనువిందు చేసింది. వేకువజామున సూర్యోదయం వేళ లేలేత భానుని కిరణాలు నేరుగా స్వామి వారి మూలవిరాట్టును స్పర్శించాయి. ఈ కమనీయ దృశ్యాన్ని చూసేందుకు పెద్దసంఖ్యలో యాత్రికులు ఆలయానికి తరలివచ్చారు. ఆదిత్యుని మేలుకొలుపు సేవ అనంతరం ప్రధాన ద్వారం తెరిచిన తర్వాత కిరణాలు ఆలయంలోకి ప్రసరించాయి. అనివెట్టి మండపం, అంతరాలయం దాటి స్వామి వారి మూలవిరాట్టును నేరుగా తాకాయి. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యాన అర్చకులు స్వామివారి మేలుకొలుపు సేవ నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వై.భద్రాజీతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

యథేచ్ఛగా భారీ భవంతులు

- నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

జిల్లాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ ఒకటి. అటువంటి మున్సిపాలిటీలో భారీ భవంతులు నిర్మాణం జోరందుకుంది. నిబంధనలకు విరుద్ధంగా భారీ భవంతులు, అక్రమ కట్టడాలు యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు, పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లను, కాలువలను కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తులు నిర్మాణం చేపడుతూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రజాశక్తి - పలాస

పలాస- కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఇష్టానుసారంగా భారీ భవనాలు నిర్మాణం చేపడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. వాస్తవానికి పలాస కాశీబుగ్గ గ్రేడ్-2 మున్సిపాలిటీ. సుమారు 300 చదరపు మీటర్లు ఉన్న స్థలంలో పార్కింగ్‌తో పాటు మొదటి, రెండు, మూడు అంతస్తులు వరకు నిర్మాణం చేపట్టేందుకు ఇక్కడ అధికారులకు అనుమతులు ఇచ్చే అధికారం ఉంది. అయితే తీసుకున్న అనుమతులు కన్నా మించి భవనాలు నిర్మాణం చేపడుతున్నారు. అందుకు ఉదాహరణే కాశీబుగ్గ తిలక్ నగర్ లో భారీ భవనాలు నిర్మాణం చేపడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఎల్ఐసి కార్యాలయం వెనుక భాగంలో ఉన్న తిలక్ నగర్‌లో రెండు, మూడు శ్లాబ్‌లకు అనుమతులు తీసుకుంటున్నారు. అనంతరం ప్రమాదకర స్థాయిలో ఐదు అంతస్తులు భవంతి నిర్మాణం చేపడుతుండడంతో స్థానికుల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. చిన్నపాటి రహదారి కలిగి ఉన్న వీధిలో భారీ భవనం ఏ ప్రమాదం తెచ్చి పెడుతుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే నిర్మాణదారుడు సాఫీగా ఉంటాడని, చుట్టుపక్కల ఉన్న ఇళ్ల నేలమట్టం అయి, జరిగే ప్రాణనష్టం ఊహించుకుంటుంటునే భయమేస్తుందని అక్కడ ప్రజలు వాపోతున్నారు. ఆ భవనం నిర్మాణానికి అతని స్థలం సరిపోకపోవడంతో మున్సిపాలిటీ కాలువ సైతం ఆక్రమణ చేశారని విమర్శలు ఉన్నాయి. ఈ విధంగానే గాంధీ నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఐదు అంతస్తులతో ఒక భవనం, న్యూ కాలనీలో బహుళ అంతస్తుల మరో భవనం, మహారాణిపేటలో ఒక భవనం, పద్మనాభపురం కాలనీ వద్ద ఒక భవనం, ఎలా చెప్పుకుంటూ పోతే మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా బహుళ అంతస్తుల భవనాలు యాజమానులు ఎవరికి తోచిన విధంగా వారు నిర్మించుకుపోతున్నారు. చిన్నపాటి స్థలంలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆ నిర్మాణాలు కుప్పకూలితే పరిసర గృహాల పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా మరికొంత మంది కేటి రోడ్డుతో పాటు, పలు వీధుల్లో మురుగు కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలు సాఫీగా సాగిపోతున్నా పట్టించుకోడే నాథుడు కరువయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి.

తిలక్ నగర్‌లో నిర్మిస్తున్న భవనం

పట్టించుకోని పాలక, అధికారులు

మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పలు బహుళ అంతస్తుల నిర్మాణాలు ఎక్కడపడితే అక్కడ నిర్మాణాలు జరుగుతున్న చేతివాటానికి అలవాటు పడ్డ టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని పట్టించుకునే పరిస్థితి లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. యాజమానులకు ఎటువంటి హెచ్చరికలు చేసిన దాఖలాలు కూడా లేవని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి అక్రమ భవన నిర్మాణాలను, నిర్మాణ దశలోనే అడ్డుకొని పరిసర ప్రాంత ప్రజలకు ఊరట కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

చర్యలు శూన్యం

ఇష్టానుసారంగా భవనాలు నిర్మాణం చేపడుతున్న యజమానులపై చర్యలు శూన్యం. మున్సిపాలిటీలో సర్వే చేసి ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా చేపడుతున్న భవనాలు గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి. కానీ, ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే వాదనా జోరుగా వినిపిస్తుంది. అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారు. అనుమతులు లేని భవనాలను తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా... ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. అంతే కాకుండా అనుమతులు లేని భవనాలు నిర్మాణం చేపట్టడం ద్వారా మున్సిపాలిటీ రావాల్సిన ఆదాయానికి గండి పడుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ పాలకులు, అధికారులు చొరవ చూపి అనుమతులు లేని భవనాలపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నోటీసులు ఇచ్చాం

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేని భవనాలు నిర్మాణం చేపడుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. అనుమతులు లేని భవన నిర్మాణాలను సర్వే చేసి నిర్మాణం చేయకుండా నిలుపుదల చేస్తున్నాం. ఇప్పటికే తిలక్ నగర్, గాంధీ నగర్‌లో నిర్మాణం చేస్తున్న భవనాలకు నోటీసులు ఇచ్చాం. అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన భవనాలను సొంతంగా తొలగించాలని యజమానులకు చెప్పాం. లేనియెడల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

- అప్పలరాజు, టిపిఒ

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు

అందని ఉచిత ఇసుక

- ఇచ్చిన హామీని అమలు చేయాలి
- రేపు నిరసన కార్యక్రమాలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు

ప్రజాశక్తి - సోంపేట

ఇసుకను ఉచితంగా ఇస్తామంటూ ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.మోహనరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌తో ఈనెల నాలుగో తేదీన నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. సోంపేటలో బుధవారం నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుక లభించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, అందరికీ ఇసుక అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. అవినీతిని అరికట్టి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి చూపాలని, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. భవన నిర్మాణాలు చేసుకునే వారిపై అధిక భారం లేకుండా చూడాలన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఇసుక లభించకపోవడం, రేట్లు పెరిగిపోవడం, విచ్చలవిడి అవినీతి వల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఏర్పడిందని గుర్తుచేశారు. అనేక కారణాలతో పాటు ఇసుక సమస్యపై ఆగ్రహంతోనూ వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించారని చెప్పారు. ఉచితంగా ఇసుక ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. వంద రోజుల పాలనలో ఇసుక విషయంలో గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా పోయిందని విమర్శించారు. అనేకచోట్ల ఇసుక లభించడం లేదని, రవాణా ఛార్జీలు, ఇతర పేర్లు చెప్పి ఇసుక రేట్లు తగ్గించలేదని తెలిపారు. కొన్నిచోట్ల మరింత పెరిగాయని, ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని విమర్శించారు. ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు పలుచోట్ల ఇసుకపై పెత్తనం చేస్తున్నారని చెప్పారు.

ముఖ్యమంత్రి పదేపదే బహిరంగంగా హెచ్చరిస్తున్నా పరిస్థితిలో మార్పు రాలేదని తెలిపారు. ఇసుక కొరత, అధిక రేట్ల వల్ల భవన నిర్మాణరంగం ఇబ్బందులు ఎదుర్కొంటోందని, నిర్మాణ కార్మికులకు ఉపాధి కొరవడుతోందన్నారు. ఇళ్ల నిర్మాణాలు చేసుకునే చిన్న, మధ్యతరగతి వర్గాలపై భారం పడుతోందని వివరించారు. ఇసుక ఆన్‌లైన్ విధానం ప్రవేశపెడుతున్నామని ప్రకటించినా ఆచరణలో పొంతన లేదని విమర్శించారు. చెప్పిన ధరల్లో తీవ్ర వ్యత్యాసం కనబడుతోందని తెలిపారు. పార్టీ నాయకులు జుత్తు సింహాచలం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల కన్వీనర్ ఎస్.లక్ష్మీనారాయణ, కె.సింహాచలం, టి.పాపారావు, చిన్నబాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు

జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేస్తాం

ప్రజాశక్తి - పాతపట్నం

జిల్లాలో ఐటిడిఎను ఏర్పాటు చేస్తామని కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర వసతిగృహం సమీపంలో ప్రధానమంత్రి జన్మాన్ వసతిగృహానికి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే మామిడి గోవిందరావుతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ శాతం గిరిజనులు ఉన్న నియోజకవర్గం పాతపట్నం అని, ఐటిడిఎ ఏర్పాటు ద్వారా ఇక్కడి గిరిజనులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. గిరిజనులకు అండగా కూటమి ప్రభత్వం ఉంటుందని ఉంటుందన్నారు. ఇందులో భాగంగా గిరిజనుల విద్యాభివృద్ధికి కోడూరులో రూ.230 లక్షల వ్యయంతో 13 గదులు, 16 మరుగుదొడ్లు, భోజనాల గది, రీడింగ్ రూమ్‌లతో 50 మంది విద్యార్థులకు అన్ని సదుపాయాలతో జన్మాన్ వసతిగృహ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న ఆశయంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. వంద పడకల ఆస్పత్రి మంజూరు చేస్తామని హామీనిచ్చారు. వెనుకబడిన పాతపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తొలుత పాతపట్నంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ సుదర్శనదొర, డిఇఒ తిరుమల చైతన్య, సమగ్రశిక్ష ఇఇ మూర్తి, మండల ప్రత్యేకాధికారి కరుణాకరరావు, ఎంపిడిఒ జయంతి ప్రసాద్, తహశీల్దార్ కిరణ్ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మద్యం నియంత్రణపై స్పష్టత ఇవ్వాలి

ఐద్వా ఆధ్వర్యాన ధర్నా

ధర్నా చేస్తున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన మద్యం పాలసీపై స్పష్టత ఇవ్వాలని ఐద్వా జిల్లా కన్వీనర్ ఎ.లక్ష్మి డిమాండ్ చేశారు. మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ నగరంలోని పాతబస్టాండ్ వద్ద ఐద్వా ఆధ్వర్యాన బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లైసెన్సు ఫీజుల పేరిట రూ.రెండు వేల కోట్ల ఆదాయం వస్తుందని లెక్కలు వేసుకుంటున్న ప్రభుత్వం, మద్యం వల్ల పెరుగుతున్న రాజ్యహింసను పట్టించుకోవడం లేదని విమర్శించారు. మద్యాన్ని నియంత్రించి నేరాలను అరికట్టడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం విక్రయించిన మద్యం వల్ల గత ఐదేళ్లలో సుమారు 30వేల మంది చనిపోయారని గుర్తుచేశారు. నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని టిడిపి నేతలు ప్రచారం చేశారని, దీనివల్ల ప్రజల ప్రాణాలకు రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు. మహిళలపై హింసకు కారణమవుతున్న మద్యం అమ్మకాలను ప్రోత్సహించడాన్ని ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో మద్యం పాలసీపై అధ్యయనం చేశామని చెప్తున్న ప్రభుత్వం, ఆ నివేదికలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. 2017 ఆగస్టులో మహిళలు వద్దన్న చోట మద్యం షాపులు పెట్టబోమని, మద్యాన్ని నియంత్రిస్తామని హామీ ఇచ్చిన టిడిపి ప్రభుత్వం, తిరిగి అధికారంలోకి రాగానే కొత్త పాలసీ పేరుతో మద్యం దుకాణాలకు లైసెన్సులు ఇచ్చేందుకు సిద్ధమైందని విమర్శించారు. ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాలను అప్పగించకుండా ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించాలన్నారు. వారానికి ఒకరోజు అమ్మకాలు నిలుపుదల చేయాలన్నారు. మద్యం అమ్మకాలపై నిబంధనలను కఠినతరం చేయాలని కోరారు. ఏటా అమ్మకాలు తగ్గించే లక్ష్యంగా ఎక్సైజ్ విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్రీదేవి పాణిగ్రహి, ఎం.లలిత హరిద్వార్, ఎ.లత, నరసమ్మ కుమారి, పద్మ ఎం.పున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిఆర్‌ఎం పట్నాయక్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు

'వంశధార' రెండో దశ పూర్తి చేస్తాం

- ఎడమ కాలువను ఆధునీకరిస్తాం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లా జీవనాడి వంశధార ప్రాజెక్టు రెండో దశను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తి చేస్తామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. నగరంలోని వంశధార కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వంశధార ప్రాజెక్టు రూపశిల్పి కీ.శే సిఆర్‌ఎం పట్నాయక్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశధార ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువను ఆధునీకరిస్తామన్నారు. త్వరలోనే నాగావళి-వంశధార నదుల అనుసంధానాన్నీ పూర్తి చేస్తామని చెప్పారు. తాను పార్లమెంట్ సభ్యునిగా పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించానని, వీటిని పూర్తి చేసే బాధ్యత తనపై ఉందన్నారు. ఇందుకోసం ప్రపంచబ్యాంకు నిధులైనా, కేంద్రం నిధులైనా తీసుకొస్తానన్నారు. నేరడి బ్యారేజీకి సంబంధించి ఒడిశాతో ఉన్న అడ్డంకులను తొలగించేందుకు అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఒడిశా ముఖ్యమంత్రిని కలిసేలా ఏర్పాటు చేసి రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బందుల్లేకుండా పూర్తి చేస్తామని హామీనిచ్చారు. మన జిల్లాలో నాగావళి, వంశధార వంటి నదులున్నా, ఇంకా వెనుకబడే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమర్థవంతమైన నీటిపారుదల వల్లే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సిఆర్‌ఎం పట్నాయక్ లేకపోతే వంశధార ప్రాజెక్టు అనేది లేదన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే వ్యక్తులు చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతారన్నారు. ఒడిశాతో ఉన్న అభ్యంతరాలను తొలగించి త్వరలోనే నేరడి బ్యారేజీ నిర్మాణాన్ని మొదలుపెడతామని, జిల్లాను అపర అన్నపూర్ణగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, నార్త్ కోస్ట్ సిఇ సుగుణాకరరావు, వంశధార ఎస్ఇ రాంబాబు, ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్, ఒడిశా విశ్రాంత చీఫ్ ఇంజినీరు సి.వి ప్రసాద్, సిఆర్‌ఎం పట్నాయక్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించుకునేందుకు ప్రజలు ఉద్యమించాల్సిన అవసరముందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.చందు, బి.హరీష్ అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆపాలని, సెయిల్‌లో విలీనం చేసి పరిరక్షించాలని కోరుతూ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక ఏడురోడ్ల కూడలి వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షల్లో ఎస్ఎఫ్ఐ నాయకులు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మబలిదానాలు, వామపక్ష ఎంపీలు, ఎమ్మెల్యేల రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ఏ ఒక్కరి సొత్తు కాదన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే దేశవ్యాప్తంగా యువతకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. రాష్ట్రంలోనే ఏకైక భారీ పరిశ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విమర్శించారు. ఇటువంటి నిర్ణయం వల్ల నిరుద్యోగం మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాక ముందు బిజెపి ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికిందని, ఇప్పుడు ఉన్న ఉద్యోగాలను తొలగించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ అంశాన్ని పక్కనపెట్టి ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేస్తోందన్నారు. నిరాహార దీక్షలకు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు నల్లి ధర్మారావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సంపతిరావు కిషోర్‌కుమార్ సంఘీభావం తెలిపారు. నిరాహార దీక్షలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.రాజు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సంతోష్, గర్ల్స్ కన్వీనర్ పవిత్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న కిషోర్‌కుమార్

రక్తదానం చేస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఎస్‌పి వివేకానంద

రక్తదాతలే ప్రాణదాతలు

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

ప్రజాశక్తి - రణస్థలం రూరల్

రక్తదాతలు ప్రాణదాతలు అని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని నడుకుదిటిపాలెంలో శ్రీమహాలక్ష్మి యూత్ క్లబ్, ఎన్ఇఆర్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యాన బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవకు హద్దుల్లేవన్నారు. ప్రాణాపాయ స్థితిలో రక్తం ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఎస్‌పి వివేకానంద, జె.ఆర్ పురం ఎస్ఐ ఎస్.చిరంజీవి, లావేరు ఎస్ఐ లక్ష్మణరావు, ఇతర అధికారులు, అనధికారులు రక్తదానం చేశారు. మొత్తంగా 612 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి, డిఎంహెచ్ఒ బి.మీనాక్షి, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, డిఆర్‌డిఎ పీడీ పి.కిరణ్ కుమార్, సిఐ అవతారాం, తహశీల్దార్ ఎన్.ప్రసాదరావు పాల్గొన్నారు.

'స్వచ్ఛ శ్రీకాకుళం' అందరి బాధ్యత

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పారిశుధ్య నిర్వహణలో శ్రీకాకుళం దేశంలోనే టాప్ టెన్ జాబితాలో చోటు సంపాదించాలని, స్వచ్ఛ శ్రీకాకుళం నిర్మాణం అందరి బాధ్యతగా భావించాలని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్వచ్ఛతా హీ సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా డచ్ బంగ్లా వద్ద కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి బుధవారం అవార్డులను ప్రదానం చేశారు. అంతకుముందు అరసవల్లి మిల్లు కూడలి నుంచి 80 అడుగుల రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు రెండు వారాల పాటు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని జిల్లాలో 912 పంచాయతీల్లో చిత్తశుద్ధితో నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోదీ పదేళ్ల నుంచి దేశాన్ని స్వచ్ఛ భారత్‌గా చేయాలని భావిస్తున్నారని అన్నారు. స్వచ్ఛ శ్రీకాకుళం కోసం ప్రజల భాగస్వాములు కావాలన్నారు. నగర పరిధిలోని అన్ని పార్కులను శుభ్రం చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. నగరాన్ని నిరంతరాయంగా పరిశుభ్రంగా ఉంచుతున్న సఫాయి మిత్రలకు రుణపడి ఉంటామని చెప్పారు. నగర పరిధిలోని కాలువలు, రోడ్లు, వీధులు శుభ్రం చేసేందుకు వారి ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని కొనియాడారు. డచ్ భవన ఆవరణలో కేంద్ర మంత్రి మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 912 గ్రామ పంచాయతీల్లో గత 15 రోజులలో స్వచ్ఛతా హీ సేవ, సంపూర్ణ స్వచ్ఛతతో సహా, స్వచ్ఛ లక్షిత్ ఏకయీ సఫాయి మిత్ర, సురక్షా శివిర్ లాంటి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవలో భాగంగా నాగావళి రివర్‌వ్యూ పార్కు అభివృద్ధికి కేంద్ర మంత్రి నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్‌పి కె.వి.మహేశ్వరరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, కార్పొరేషన్ కమిషనర్ ప్రసాదరావు, డిఎస్‌పి సిహెచ్.వివేకానంద, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బి.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ యాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే

గాంధీ మార్గం అనుసరణీయం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని, ఆయన మార్గం అనుసరణీయమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బుధవారం నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన ద్వారా గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా గాంధీ కలలు కన్నారని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ దేశం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రి రైతులకు అందించిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, కలెక్టరేట్ ఎఒ సూర్యనారాయణ, సి-సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాష్, సరోజని, రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న కలెక్టర్

IN THE HONOURABLE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT CUM EXCISE SRIKAKULAM
OS. 635/2023

Between:-
Smt. K. Shakuntala ...Plaintiff
And:-
Regana Balakrishna ...Defendant

To,
The Defendant:
Regana Balakrishna, S/o late Sashagiri Rao, R/at, of House No 23, Old SBI Colony, Srikakulam Town& Dist.

NOTICE

Please take notice that the above OS No.635/2023 filed by the Plaintiff against you. and the matter is posted to 21-10-2024 for your notice and appearance. So you shall appear in person or through advocate on **21-10-2024 at 10-30 AM.,** if you fail to appear on that day before the above honourable court you will be treated as Ex-party.

(By order of the Honourable court)

MATHALA CHANDANA
Advocate,
Srikakulam, Cell 9059514667.

గాంధీ బాటలో పయనిద్దాం



కోటబొమ్మాళి : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు



ఆమదాలవలస : పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

స్వాతంత్ర్య సముపార్జనకు కృషిచేసి, గ్రామస్వరాజ స్థాపనకు నాంది పలికిన బాపుజీ మహాత్మ గాంధీ బాటలో ప్రతిఒక్కపూ పయనించాలని, ఆయన అశయాలను సఫలీకృతం చేయాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం గాంధీ 156వ జయంతి సందర్భంగా నిమ్మాడలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ గాంధీ మార్గంలోనే నడవాలని, అలా నడిచిన నాడే మన పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందని వివరించారు. అనంతరం మిఠాయిలు, పళ్లు పంపిణీ చేశారు.

ఇచ్ఛాపురం : మండలంలోని లొద్దపుట్టిలో గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బెందాళం అశోక్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దక్కత ఢిల్లీరావు, పద్మనాభం, సహదేవ్‌రెడ్డి, కామేశ్వరరావు, పరుశురాం, నందిక జాని, కొండ శంకర్‌రెడ్డి, లీలారాణి పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: టెక్కలి మేజర్ పంచాయతీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి సర్పంచ్ గొండెలి సుజాత పూలమాలలు వేసి నివాళ్లర్పింఆచరు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, అలాగే కంద్రవీధిలోని పేడాడ పరమేశ్వరరావు, కోత మధుసూదనరావు, పొట్నూరు ఆనందరావు, కె.కొత్తూరులో సర్పంచ్ మొర్రి శంకరరావు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో గాంధీ విగ్రహానికి డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

నందిగాం : మండలంలోని పెద్దతామరపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ఉపాధ్యాయులు బి.శంకరరావు ఆధ్వర్యాన ఐదో తరగతి విద్యార్థి దొంతం విగ్నేష్ గాంధీ మహాత్మా వేషధారణలో కనిపించారు.

పోలాకి : పోలాకిని చెత్త సంపద తయారీ కేంద్రంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మురళీధర్, మండల టిడిపి అధ్యక్షుడు ఎం.వెంకట అప్పలనాయుడు, లుకలాపు రాంబాబు, సూపరింటెండెంట్ సూర్యప్రకాష్, ఎంఇఒ లింగరాజు, మజ్జి లక్ష్మీనారాయణ, తూలుగు అశోక్‌కుమార్, కార్యదర్శి ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

మెళియాపుట్టి స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గాంధీ చిత్రపటానికి పలాస వ్యవసాయశాఖ ఎడి లింగాల మధుబాబు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు తొలగించి స్వచ్ఛ తా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పడాల చంద్రకుమారి, ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభవరావు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాంధీ విగ్రహానికి ప్రిన్సిపాల్ నాగేంద్ర పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ రమేష్ సాహు, అధ్యాపకులు శ్రీనివాసరావు, లైబ్రేరియన్ ఆకెళ్ల రామారావు, గొండు శ్రీనివాసరావు, వినోద్‌రాజు, విజయ, సంగీత, విజయ్, గౌతమి పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరమ్మ, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, ఎపిఒ కేశవరావు పాల్గొన్నారు.

పలాస : కాశీబుగ్గ గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, డబ్బీరు నాగు, కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ముందుగా ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పీరుకట్ల విఠల్‌రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, బి.నాగరాజు, టంకాల రవిశంకరుప్త, జోగ మల్లీ, కొరికాన శంకర్, డొక్కరి శంకర్, కొర్రాయి బాలకృష్ణ, తమ్మినేని మాధవరావు, కూన కృష్ణారావు పాల్గొన్నారు. అలాగే గాంధీ విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఉంగ సాయి, పైల చిట్టి పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల ఆవరణలో గాంధీ విగ్రహానికి ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి పూలమాలలు వేసి మనంగా నివాళ్లర్పించారు. పలాస జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు టి.వాసుదేవరావు, టి.పాపారావు, కొండల మధుబాబులు పాల్గొన్నారు. మదర్ థెరిస్సా స్కూల్ పాఠశాలలో గాంధీ చిత్రపటానికి వజ్జ బాబూరావు, వజ్జ గంగాభవానీ పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు. కార్యక్రమంలో ఆర్.ప్రసాదరావు, ఎస్.చంద్రమౌళి, జగదీష్, కొరికాన శంకరరావు, జోగారావు, కూర్మారావు, శశిరేఖలం పాల్గొన్నారు. బ్రహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణ పూలమాలలు చేసి నివాళ్ల ఆర్పించారు. కార్యక్రమంలో వడ్డీ యాదగిరి, సింహచలం, రత్నాకర్, కృష్ణారావు వెంకటరావు రఘుపాత్రుని బాల, ఆర్.సుధాకర్ పాల్గొన్నారు.

నౌపడ : సంతబొమ్మాళి మండలం నౌపడ సచివాలయం వద్ద నాయకులు, అధికారులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. స్వచ్ఛ తా సేవలో ఆపల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, కార్యదర్శులు రాజు, ఉమాపతి, టిడిపి నాయకులు బాబ్జి, బాలకృష్ణ పాల్గొన్నారు.

టెక్కలి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్, తెంబూరు గోవిందమ్మ, కళాశాల ఆధ్యాపకులు డాక్టర్ బేపల సతీష్‌కుమార్, ఎ.రామారావు, వి.లూక్‌పాల్, కందిగొళ్ల, స్థానిక గ్రంథాలయంలో అధికారి బి.రూపావతి, చాకిపల్లికొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు ఎం.అనురాధ, టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు బగాది శేషగిరి, మహిళా అధ్యక్షులు మెండ దమయంతి, హనుమంతు రామకృష్ణ, స్థానిక పంచాయతీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కనితి కిరణ్‌కుమార్ లింగూడు కుమారస్వామి, గవరయ్య, పేడాడ త్రివేణీ, పసుపురెడ్డి సోమేష్, స్థానిక కంద్రవీధిలోని గాంధీ మండలంలోని కాంగ్రెస్ నాయకులు పేడాడ పరమేశ్వరరావు, కోత మధుసూదనరావు, పొట్నూరు ఆనందరావు, పేడాడ సూర్యనారాయణ, ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యాలయంలో బిజెపి నాయకులు బిజెపి నాయకులు గూన మీనాకుమార్, రావివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి హెచ్‌ఎం భారతి, ఉపాధ్యాయులు ఎంఆర్‌సిలో ఎంఇఒలు దల్లి తులసిరావురెడ్డి, దాసుపురం చిన్నారావుల గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

పలాస : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బాబూరావు

కోటబొమ్మాళి : స్థానిక జూనియర్ కోర్టులో మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, కోర్టు సిబ్బందిలో కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో గాంధీ విగ్రహానికి ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

కొత్తూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎద్దు గోపాల్‌దాస్ నాయుడు, అధ్యాపకులు కె.గోవిందరావు, ఎ.రామరాజు, జోగి లక్ష్మీనారాయణలు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

మందస : హరిపురం టౌన్‌లో కార్యదర్శి జగదీష్, సర్పంచ్ జె.పురుషోత్తం, ఎంపిటిసి అప్పన్న, మాజీ ఎంపిపి కొర్ల కన్నారావు, డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డు మెంబెర్ బత్తిని లక్ష్మణ్, మావిడిల్లా శ్రీరాములు, కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు, ఉపాధ్యాయులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కొంచాడ సురేష్ ,బి.యతిరాజు, కొత్ర వైకుంతరావు, సింగుపురం వెంకటరావు, నర్తు ప్రశాంత్, సోమేష్, చిరంజీవులు, పుల్ల వాసు పాల్గొన్నారు.

పాతపట్నం : స్థానిక సబ్ జైల్‌లో జడ్జి ఎం.రోషిణి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ రాము పాల్గొన్నారు.

ఆమదాలవలస: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉన్న గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కూన రవికుమార్ పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు వేసి శాలువలతో సన్మానించారు. అనంతరం వన్ వే జంక్షన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి స్వచ్ఛతా హీ కార్యక్రమంలో భాగంగా అందరితో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, టిడిపి మండల అధ్యక్షుడు నూక రాజు, చాపర సుధాకర్, టిడిపి నాయకులు మురళి, రాజ్యలక్ష్మి, భాస్కరరావు, ఆంజనేయులు, నాగేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే పట్టణంలోని వన్వే జంక్షన్ మెట్టక్కి వలసలో గాంధీ విగ్రహాలకు మాజీ స్పీకర్, వైసిపి జిల్లా పార్లమెంటరీ పార్టీ పరిశీలకులు తమ్మినేని సీతారాం పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్, ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవి కుమార్, నాయకులు కోట గోవిందరావు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, అజంత కుమారి, ఉమా మహేశ్వర రావు, పొడుగు శ్రీను, మామిడి రమేష్, శిల్లా మల్లి, శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

అలాగే వన్ వే కూడలి వద్ద నున్న గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి మెంబర్ బొడ్డేపల్లి సత్యవతి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బసవ షణ్ముకరావు, లఖినేని సునీల్ కుమార్, సీపాన శ్రీరాములు, బొడ్డేపల్లి రామచంద్రరావు, రాజులు పాల్గొన్నారు.

పట్టణంలోని వన్వే కూడలి వద్దనున్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో న్యాయవాది బొడ్డేపల్లి మోహనరావు, నాయకులు లఖినేని సునీల్ కుమార్, శ్రీనివాసరావు, వాసుదేవరావు, అప్పారావు, ఆనంద్, రాజు పాల్గొన్నారు.

పట్టణంలోని వన్ వే జంక్షన్ వద్ద గాంధీ విగ్రహానికి జనసేన, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు పేడాడ రామ్మోహనరావు, పేడాడ సూరపునాయుడు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో జనసేన, బిజెపి నాయకులు పాతిన గడ్డయ్య, బొడ్డేపల్లి చినబాబు, పొట్నూరు సూర్యం, గురుగుబెల్లి అశోక్, చింతాడ అప్పారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కోర్టు ఆవరణలో గాంధీ చిత్ర పటానికి జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ మందిరంలో..

నగరంలోని గాంధీ మందిరంలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దానేటి శ్రీధర్, వావిలపల్లి జగన్నాథం నాయుడు, పైడి హరినాథరావు, నిష్టల నరసింహమూర్తి, మేడూరి ప్రసాదరావు, సురంగి మోహనరావు, పాల్గొన్నారు.

వాకర్స్ ఆధ్వర్యాన ...

ఆర్ట్స్ కళాశాల మైదానంలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు జి.ఇందిరా ప్రసాద్, పి.జి గుప్తా, శాసపు జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

డ్వామా కార్యాలయంలో

జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకర్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎఫ్ఎం స్వరూప రాణి, సూపరింటెండెంట్లు ఎల్.నాగేశ్వరరావు, బుచ్చిరాజు, శ్రీనివాస్, పాణిగ్రహి, శ్రావణ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల ఆవరణలో..

ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జాతీయ సేవాపథకం ఆధ్వర్యాన గాంధీ జయంతి నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.సురేఖ గాంధీ విగ్రహానికి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ పాత్రో, చలమయ్య, ఢిల్లేశ్వరరావు, మోహనరావు, సత్యనారాయణ, మణికుమార్, భుజంగరావు, జ్యోతి కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన...

మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. డిసిసి అధ్యక్షులు అంబటి కృష్ణారావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెల్ల సురేష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కె.వి.ఎల్.ఎస్.ఈశ్వరి, రాంప్రసాద్, రొక్కం సూర్యకుమారి, బొచ్చ రమణ, మామిడి సత్యనారాయణ, బేరి వెంకటరావు, దాలయ్య, రవికుమార్, అంబటి లక్ష్మణరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్కూల్‌లో...

బ్యాంకర్స్ కాలనీలో గల విశాఖ స్కూల్‌లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ .కె.మధుసూదన్, హెచ్‌ఎం పి.రామారావు పాల్గొన్నారు.

అనురాగ నిలయంలో

గాంధీజీ జయంతి సందర్భంగా నగరంలో ఉన్న శాంతి అనురాగ్ నిలయం, బెహరా మనోవికాస కేంద్రంతో పాటు మదర్‌థెరిసా హోం, రిమ్స్ ఆస్పత్రి అన్ని వార్డుల్లో రోగులకు పలు రకాల పండ్లు, రొట్టెలు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి సొసైటీ ప్రెసిడెంట్ ఆనంద రత్నకుమార్, సెక్రటరీ ఎంఎస్‌సి శేఖర్, రిటైర్డ్ తహశీల్దార్ నరసయ్య, అల్బెర్ట్ ప్రసాద్, డిబిడిబి కుమార్, గిరిరాజ్‌కుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

టెక్కలి : విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కిరణ్‌కుమార్

శ్రీకాకుళం రూరల్ : గాంధీ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం అర్బన్ : రక్తదానం చేస్తున్న లయన్స్ ప్రతినిధులు

రక్తదాన శిబిరం..

నగరంలోని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్, రోటరీ క్లబ్ సంయుక్తంగా గాంధీ జయంతిని సందర్భంగా మెగా రక్తదాన శిబిరం, మెగా వైద్య శిబిరం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ కార్యాలయంలో ఈ శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ ప్రారంభించారు. ముందుగా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ సెక్రెటరీ డాక్టర్ పైడి సింధూర, ట్రెజరర్ జె.భారతి, టెక్కం రాం గోపాల్, శిల్లా మణి, గుత్తు చిన్నారావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు, ఇంజినీర్ ముని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : మండలంలోని చిగురువలసలో తోట అప్పన్న దొర జ్ఞాపకార్థం కుమారుడు రాంబాబు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సూర్యనారాయణ, అంబల్ల రాంబాబు, పల్లి రాము, కొర్ను సూర్యనారాయణ, గిరి, మాజీ సర్పంచ్ చిట్లు చిరంజీవిరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: గాంధీజీ జయంతి సందర్భంగా ఒప్పంగిలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్ ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

అలాగే కిష్టప్పపేటలో ఎంపియుపి స్కూల్ ఆవరణలో గాంధీజీ విగ్రహానికి తెలుగుమహిళా నియోజకవర్గ అధ్యక్షులు గొండు స్వాతి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరసవిల్లి సత్యవతి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండలం వ్యవసాయ కళాశాల నైరలో అసోసియేట్ డీన్ డా.ఎం. భరత లక్ష్మి అధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఒఎస్‌ఎ డాక్టర్ డి.చిన్నంనాయుడు, ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ ఎస్.గోవిందరావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

లావేరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో షర్మిల ప్రథమ, రాజేష్ ద్వితీయ, ఆర్.సంధ్య తృతీయ స్థానాల్లో నిలిచారు. వీరికి గ్రంథాలయం తరుపున బహుమతులు అందజేశారు. సహాయకులు వీరభద్రుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలను అందిస్తున్న ఎమ్మెల్యే అశోక్

కొబ్బరి మొక్కల పంపిణీ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం, కవిటి

ఉద్యానవన శాఖ, కొబ్బరి బోర్డు ద్వారా అందిస్తున్న కొబ్బరి మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ పిలుపునిచ్చారు. కవిటి మండలంలోని రాజపురంలో ఉద్యానాశాఖ ఆధ్వర్యాన కొబ్బరి పునరుద్ధరణ పథకం ద్వారా జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజుతో కలిసి బుధవారం మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం ఏటా ఉద్యానశాఖ, కొబ్బరి బోర్డు సహకారంతో పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఉద్యాన వనశాఖ అధికారి పి.మాధవీలత మాట్లాడుతూ కొబ్బరి మొక్కలను నాటుకొని తోట యజమాన్యం చేపట్టాలన్నారు. ఈ పథకం ద్వారా సుమారు 55 ఎకరాల్లో తోటలు వేశామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సీపాన వెంకటరమణ, మణి చంద్రప్రకాశ్, రమేష్, పొందల కృష్ణారావు, విస్తరణాధికారి బాలరాజు, లలిత, విష్ణు, వర్ధన్, గణపతి పాల్గొన్నారు.



రామరాజు దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి- పొందూరు

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శవంతమైందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఎంఇఒ-1 పి.వి.రామరాజు ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి ఎంఇఒ రామరాజు ఎనలేని కృషి చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు సానుకూలంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో కొంతమంది ఉన్నతాధికారుల వలన ఉపాధ్యాయులు వేధింపులకు గురయ్యారని, ఈ ప్రభుత్వంలో అటువంటి పరిస్థితి ఉండదని పేర్కొన్నారు. అనంతరం పలు ఉపాధ్యాయ సంఘాలు ఎమ్మెల్యేను దుశ్శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి కిల్లి ఉషారాణి, డిప్యూటీ డిఇఒ ఆర్.విజయకుమారి, ఎంఇఒ సంఘం అధ్యక్షులు కారు పున్నయ్య, ఎంపిడిఒ సీపాన హరిహరరావు, ఎంఇఒ-1 రాజేంద్రప్రసాద్, ఎంఇఒ-2 పట్నాన రాజారావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు మదన్ మోహన్, హరిప్రసన్న, పి.అప్పారావు, రమణరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ

పలాస : పలాస పరిధిలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పలాస ఎక్సైజ్ ఇన్‌ఛార్జి సిఐ గిరిబాబు తెలిపారు. ఈ మేరకు తన కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం విధానం తీసుకొచ్చిందన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఏడు, పలాస రూరల్ పరిధిలో మూడు, వజ్రపుకొత్తూరు మండల పరిధిలో ఐదు మద్యం షాపులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆసక్తి ఉన్న ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారుడు రూ.2 లక్షలు రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు.

సన్మానిస్తున్న ఎంపిపి దానయ్య

సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి- మందస

అధికారులు చేసిన సేవల వల్లే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని ఎంపిపి దానయ్య అన్నారు. ఎంపిడిఒ తిరుమలరావు, ఇఒపిఆర్‌డి ఎ.రఘుపతిరావులు ఇటీవల బదిలీ కావడంతో మండల పరిషత్ కార్యాలయంలో వారికి దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సవర చంద్రు, ఎఒ రుశేశ్వరరావు, ఎపిఒ హరికృష్ణ, పశు వైద్యాధికారి దువ్వాడ శ్రీకాంత్, ఉమాభారతి పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీల అమలు ఎప్పుడు?

ప్రజాశక్తి- పాతపట్నం

టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఎప్పుడు అమలు చేస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ మేరకు తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేందని అన్నారు. మూడు నెలల్లోనే రూ.22 వేలు కోట్లు అప్పు చేశారని పేర్కొన్నారు. మద్యం రూ.99 ఇస్తామంటున్నారని, మరి నిత్యావసర వస్తువల ధరల సంగతి ఏమిటని ప్రశ్నించారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూ ఎన్నికల ప్రచారంలో ప్రగల్బాలు పలికిన చంద్రబాబు ఇప్పుడు ఎలా పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బస్ షెల్టర్ ప్రారంభం

శ్రీకాకుళం రూరల్: మండలంలోని పాత్రునివలసలో గ్రామస్తులు నిర్మించిన నూతన బస్‌షెల్టర్‌ను బుధవారం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులందరూ స్వయంగా నిర్మాణం చేపట్టిన బస్ షెల్టర్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండి చేపడితే గ్రామం బాగు పడుతుందన్నారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి: గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని సౌడాంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేలకోట్ల రూపాయలు విద్యుత్‌పై అప్పులు తెచ్చారని, ఇప్పుడు విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడుతుందని అన్నారు. టిడిపి హయాంలో వేసిన రోడ్లు, డ్రెయినేజీ తప్ప వైసిపి ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి పట్ట సింహాచలం పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి చర్యలు

లావేరు: ప్రతిఒక్కరికి జాబ్ కార్డు మంజూరు చేసి, పని కల్పించడం జరుగుతుందని ఎంపిడిఒ కుప్పులి సురేష్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని గురుగుబిల్లిలో సర్పంచ్ బాడిత కళ్యాణి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. తొలుత గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎంపిడిఒ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ప్రతిఏటా ప్లానింగ్ గ్రామసభ నిర్వహించుకోవడం, అభివృద్ధి పనులు గుర్తింపు వంటి పనులు చేసేందుకు అక్టోబర్ 2 నుంచి నవంబర్ 30 లోపల గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం గుర్తించే పనులు ఎన్నిరోజులు పనిదినాలు కల్పించారనే విషయం గ్రామ సభలో చదివి వినిపించారు అర్హులైన వారి అందరికి జాబ్ కార్డులు మంజూరు తదితర విషయాలు తెలిపారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఇఒపిఆర్‌డి ఈశ్వరరావు సర్పంచ్ ప్రతినిధి బడిత లక్మణరావు చిట్టిబాబు హరికష్ణ ఉపాధిహామీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి- బూర్జ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతని, ప్రతిఒక్కరు తమ బాధ్యతలను చక్కగా నెరవేర్చాలని మార్క్ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ అనెపు రామకృష్ణ నాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు మహిళలు ప్లకార్డులు ప్రదర్శించారు. ఎంపిడిఒ తిరుపతిరావు, ఇఒపి ఆర్‌డి విజయలక్ష్మి, ఎపిఒ రాజ్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

బూర్జ : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, మహిళా సంఘాలు

పొందూరు: మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మేజర్ పంచాయతీలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలుచోట్ల మొక్కలు నాటారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు యూనీఫాం, చేతి గ్లౌజులు, మాస్కులు అందజేశారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ ఆర్.లక్ష్మి, ఎంపిడిఒ సీపాన హరిహరరావు, ఎంపిటిసి-1, 2 ప్రతినిధులు అనకాపల్లి శ్రీరంగ నాయకులు, బాడాన శేషగిరి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మెజిస్ట్రేట్ పరేష్‌కుమార్ ఆధ్వర్యాన కోర్టు ఆవరణలో బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.రమణయ్య రెడ్డి, న్యాయవాదులు ఆర్.దేవరాజ్‌రెడ్డి, డి.కృష్ణమూర్తిరెడ్డి, నాగరాజ్‌పాత్రో, పి.ప్రహల్లాదరెడ్డి, ఎ.భైరాగిరెడ్డి, మనోజ కుమార్ సామంతో, భగవాన్ దాస్, మురళి పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి- టెక్కలి

టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నిక ప్రచారంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ పరమేశ్వరరావు డిమాండ్ చేశారు. టెక్కలిలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. బిజెపి రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న ఆంధ్రాలో మత విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. టిటిడి లడ్డూ విషయంలో అనవసరమైన రాద్ధాంతం చేసి ప్రజలను తప్పుదోవపట్టిస్తుందన్నారు. హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం అనవసర విషయాలపై చర్చలు పెడుతూ ప్రజలను మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఈయనతో పాటు కిసాన్ సెల్ విభాగం అధ్యక్షులు కోత మధుసూదనరావు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యఓఉలు ఉమామహేశ్వరరావు, దుర్గాసి వెంకటరావు, పేడాడ సూర్యనారాయణ, పివిఎస్ సరోజిని పాల్గొన్నారు. అనంతరం పంచాయతీలోని కంద్రవీధి కాలువలో పేరుకుపోయిన మురుగు కాలువను పరిశీలించారు. ఏడాది కాలంగా మురుగునీరు ఇళ్లల్లోకి వెళ్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని అన్నారు.

నిందితుడిని ప్రవేశపెట్టిన సిఐ సాయి

గంజాయితో వ్యక్తి అరెస్టు

పాతపట్నం : మండలంలోని అచ్యుతాపురం కూడలి వద్ద ఎస్ఐ బి.లావణ్య తన సిబ్బందితో మంగళవారం రాత్రి వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పాతపట్నానికి చెందిన వ్యక్తి 1170 గ్రాముల గంజాయితో పట్టుబడ్డాడు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో సిఐ నల్లి సాయి బుధవారం నిందితుడిని విలేకరుల ముందు ప్రవేశపెట్టారు. అక్రమంగా గంజాయి, పొగాకు ఉత్పత్తులు, మద్యం, నాటుసారా తరలించినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

యోగాతో మానసిక ప్రశాంతత

ప్రజాశక్తి- టెక్కలి

ప్రస్తుతం మనిషి జీవనం అదరాబాదరాగా మారుతుందని, యోగాతో సాధన చేస్తే జీవనాన్ని పెంచుకోవచ్చునని ఆనందరిషీ ఫౌండేషన్ వ్యవస్థాపకులకు విజయానంద్ గురుజీ అన్నారు. స్థానిక బిఎస్‌జెఆర్ కళాశాల ఆవరణలో బుధవారం శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక పరివర్తనలో మార్పు రావాల్సి ఉందన్నారు. నాడీ కణ వ్యవస్థపైనే మనిషి ఆరోగ్యం ఆధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కోత మురళీధం, విశ్రాంత ప్రిన్సిపాల్ మోదుగువలస ధుర్యోధనరావు, కోత శ్రీనివాసరావు, కోత శివరామరాజు, ఈశ్వరరావు బ్రహ్మనందం, ఆల్లు నగేష్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తులకు అండ

ప్రజాశక్తి- నరసన్నపేట

కుష్టు వ్యాధిగ్రస్తులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. పట్టణంలో లెప్రర్స్ కాలనీలో కుష్టి వ్యాధిగస్తులకు బుధవారం దుస్తులు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుష్టి వ్యాధిగస్తులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, వారిని ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

ఎచ్చెర్ల: మండలంలోని కేశవరావుపేట మదర్స్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో తల సేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సూర జగదీశ్వరరావు, తమ్మినేని శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు పొందూరు ఉమామహేశ్వరరావు, యతీరాజుల మధు బాబు, సందీప్; పైడి ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న విద్యార్థులు

వృద్ధాశ్రమానికి విరాళం

ఇచ్ఛాపురం : గాంధీ జయంతి సందర్భంగా సీతయ్య ఫౌండేషన్ వద్ధాశ్రమానికి రవీంద్ర భారతి స్కూల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల దాతృత్వ హృదయాలకు పలువురు ప్రశంసలు కురిపించారు. సామాజిక సేవలో భాగస్వామ్యం పంచుకోవాలనే సదుద్దేశంతో బుధవారం సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం సందర్శించారు. ఈ మేరకు రూ.8 వేలు విరాళంను వితరణగా అందించారు. కార్యక్రమంలో గుళ్ల రమేష్, గుళ్ల మోహనరావు పాల్గొన్నారు.

దుప్పట్లను పంపిణీ చేస్తున్న కామలింగం

పేదలకు దుప్పట్ల పంపిణీ

పలాస : మండలంలోని బ్రాహ్మణతర్లాకు చెందిన సప్పటి కామలింగం ఆర్థికసాయంతో పేదలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దువ్వాడ సంతోష్ కుమార్, టిడిపి నాయకులు వడ్డే యాదగిరి, ఆళ్ల కృష్ణారావు, ఆళ్ల వెంకటరావు, ఆర్.సుధాకర్, బమ్మిడి ఆనందరావు, గరుగు సింహాచలం, పూన కృష్ణమోహన్, పూన రత్నాకర్, డోకి రమణ, సప్పటి జోగారావు, బ్రహ్మ పాల్గొన్నారు.

ఖాదీ వస్త్ర దుకాణాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

వృత్తివిద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి- పొందూరు

వృత్తివిద్యా కోర్సుల ద్వారా నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రిన్సిపాల్ హెచ్.ప్రభాకర్ అన్నారు. పొందూరు ఎపి మోడల్ స్కూల్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం ఎఐఎస్ఇసిటి ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫ్యాషన్ డిజైనింగ్, హోం మేకింగ్ వంటి పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ టి.మాలతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

టెక్కలి : మండలంలోని నర్సింగపల్లికి చెందిన తోట వెంకటరమణ కుమార్తె అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న నర్సింగపల్లి సేవా సంఘం తరుపున రూ.30,300 ఆర్థికసాయాన్ని బుధవారం ట్రస్టు నుంచి అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు ఎన్ని షణ్ముఖరావు, దారపు పాపారావు, తోట ఆనందరావు, పెదరట్టి మణి, తిరుపతి, పొట్నూరు సంతు పాల్గొన్నారు.

తాగునీటికి అవస్థలు

పలాస : ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలోని ఎన్‌టిఆర్ శుద్ధ జలం మరమ్మతులకు గురైంది. దీంతో గత ఐదు రోజులుగా తాగునీరుకు ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలా ఎప్పటికప్పుడు శుద్ధ జలం మిషన్ పనిచేయడం లేదని, పదేపదే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండాపోయిందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పాడైన శుద్ధ జలం మిషన్ బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

'కొత్తమ్మతల్లి' సందర్శన

కోటబొమ్మాళి: స్థానిక కొత్తమ్మతల్లి ఆలయాన్ని జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, టెక్కలి ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పల్లి కోటేశ్వరరావులు బుధవారం దర్శించుకున్నారు. వీరితో పాటు మండల జనసేన అధ్యక్షుడు పాగోటి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు తెలగవలస ప్రసాద్, జనసేన నాయకులు చందు, వినోద్, ప్రసాద్, రాజేష్, పవధున్నారు. అలాగే రెండో రోజులు ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచుసుకోకుండా టెక్కలి సిఐ కె.శ్రీనివాసరావు, స్థానిక ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యాన పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అలాగే యాత్రికులకు తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు. కొత్తపల్లి సిహెచ్‌సి వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బ్రహ్మకుమారిలు ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక శిబిరం, విజయనగరానికి చెందిన కోయిదాన్సులు, పగటివేశాలు ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు చూపర్లను కనువిందు చేశాయి.

దర్శించుకుంటున్న జనసేన నాయకులు

వక్తృత్వ పోటీల్లో విద్యార్థినికి రెండో స్థానం

విద్యార్థిని అభినందిస్తున్న టిడిపి నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో మెట్టక్కివలసకు చెందిన జి.నేహా అనే విద్యార్థిని ద్వితీయ స్థానం సాధించింది. మెట్టక్కివలస మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఈ బాలిక జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ తమ్మినేని గీత, రాష్ట్ర టిడిపి నాయకులు తమ్మినేని విద్యాసాగర్, మొదలవలస రమేష్, హెచ్ఎం శ్రీనివాసరావు, స్థానిక టిడిపి నాయకులు నాగళ్ల మురళీధర్ యాదవ్, రాడ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఎడి కార్యాలయంలో శ్రమదానం

ప్రజాశక్తి- పలాస

పలాస పశుసంవర్ధక శాఖ ఎడి కార్యాలయంలో పశుసంవర్ధకశాఖ అధికారులు, సిబ్బంది బుధవారం శ్రమదానం చేశారు. కార్యాలయం చుట్టూ ఏపుగా పెరిగిన పోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. చెత్తా చెదారంను తొలగించి కార్యాలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. కార్యాలయం చుట్టూ విషసర్పాలు సంచారం చేసేస్తున్నాయని, ఎప్పుడూ ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రతినెలా కార్యాలయం పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఎడి పోతనపల్లి చంద్రశేఖర్, డాక్టర్ భానుమతి, దేవి, మణి, కుమార్, యమున, నీలాచలం, లావణ్య, లక్ష్మీశావణి ధర్మారావు, అశోక్, వంశి, జోగారావు పాల్గొన్నారు.

పిచ్చి మొక్కలను తొలగిస్తున్న అధికారులు

సామాజిక కార్యక్రమాలతోనే సంతృప్తి

చిన్నారులకు ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్న చిన్ను

ప్రజాశక్తి- ఆమదాలవలస

సామాజిక కార్యక్రమాలతోనే సంతృప్తి, ఆనందం కలుగుతుందని కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) అన్నారు. బుధవారం పురపాలక సంఘంలోని 17వ వార్డు పూజారిపేటకు చెందిన సంపదరావు సరళ పుట్టినరోజు సందర్భంగా కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. లెప్రసీ కాలనీలోని పేదలు, వృద్ధులు, వికలాంగులు 45 మందికి ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామన్నారు. కార్యక్రమంలో మణి, రవి, అవినాష్, కిరణ్, సంతోష్ పాల్గొన్నారు.

డ్రోన్ మిషన్ ప్రారంభం

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలోని పలు వీధుల్లోని దోమలు, పురుగులు, ఈగల నుంచి సంరక్షించేందుకు వీలుగా కొనుగోలు చేసిన డ్రోన్ మిషన్‌ని టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి బుధవారం ప్రారంభించారు. అనంతరం పంచాయితీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. పంచాయితీ సిబ్బంది సేవలను గుర్తించి సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొండేల సుజాత, కార్యదర్శి కె.వి.వి.జగన్నాథం, టిడిపి నాయకులు హనుమంత రామకృష్ణ, పోలాకి చంద్రశేఖర్, బెహరా కాశి, కోళ్ల లవకుమార్, పోలాకి షణ్ముఖరావు, దల్లి ప్రసాద్‌రెడ్డి, రెయ్యి ప్రీతీష్‌చంద్, కోళ్ల కామేష్, బసవల అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మిషన్‌ను ప్రారంభిస్తున్న శేషగిరి

సంఘటితం కావాలి

టెక్కలి : పట్టణంలో చికెన్ వ్యాపారులు సంఘటితం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న చికెన్ దుకాణం వద్ద బుధవారం సమావేశం నిర్వహించారు. పట్టణంలో రిజిస్టర్ అయిన దుకాణాలు 25 వరకు ఉన్నాయని, ఇటీవల కొత్తగా దుకాణాలు ఏర్పడడంతో వ్యాపారులకు, వినియోగదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. నాణ్యమైన సరుకు అందించడంలో వైఫల్యం చెందే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అవసరమన్నారు. సమావేశంలో జగన్, పెద్దింటి పాపారావు, గండి చంద్రరావు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న రాజ్యలక్ష్మి

పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

కరోనా సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గాంధీ పార్కులోని పారిశుధ్య కార్మికులకు బుధవారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వం అవసరం

ప్రజాశక్తి- టెక్కలి

యువత పోటీతత్వం అవసరమని సత్యసాయి ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.మల్లేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో ఎంపికైన జట్టుని జిల్లాస్థాయికి పంపనున్నామన్నారు. పెద్దచేరీ వీధి జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. విజేత జట్టుకి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌ఛార్జి వంటి, స్టడీ సర్కిల్ ఇన్‌ఛార్జి మార్పు నారాయణమూర్తి, చంద్రమౌళి, ఆనాది గుప్త తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలు భేష్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్, ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు సంయుక్తంగా బుధవారం నగరంలో ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకోవడం సంతోషంగా ఉందని, సామాన్య ప్రజల నమ్మకాన్ని పొందుతూ ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ మంచి గుర్తింపు వచ్చిందని బ్యాంకు సిబ్బందిని అభినందించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకును నేషనల్ రూరల్ బ్యాంకుగా నామకరణం చేయాలనే ప్రతిపాదన సముచితమని పేర్కొన్నారు. బ్యాంక్ అధికారులు బ్యాంకు ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్